క్లుప్తంగా

నేడు రాష్ట్రస్థాయి పొట్టేళ్ల పోటీలు

పాములపాడు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని వాడాల గ్రామంలో సోమవారం రాష్ట్ర స్థాయి పొట్టేళ్ల పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్సీఎం చర్చి సంఘ పెద్దలు ఆదివారం తెలిపారు. పోటీల్లో పాల్గొన దలిచిన వారు రూ.300 ప్రవేశ రుసుము చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని చెప్పారు. విజేతలకు వరుసగా 30 తులాల వెండి, 20 తులాలు, 10తులాల వెండి బహుమతిగా అందజేస్తామని చెప్పారు. వివరాలకు సెల్ 8978036038, 9515325161 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బోరు ఏర్పాటు

వెలుగోడు: పట్టణంలోని 4వ సచివాలయం, 2వ ఆర్బీకే సెంటర్‌కు ఎంపీపీ నిధులతో బోరు ఏర్పాటు చేశారు. ఆదివారం బోరు పనులను ఎంపీపీ లాలం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సచివాలయం, ఆర్బీకే సెంటర్లకు ఉపయోగకరంగా ఉండేలా బోర్ వేయిస్తున్నామని చెప్పారు. వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మోతుకూరు సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హుసేన్ పాల్గొన్నారు.

4 వరకు గురుకుల పాఠశాల రజతోత్సవం

శ్రీశైలం: శ్రీశైల మహాక్షేత్రంలోని సంగన బసవ స్వామి స్మారక వీరశైవ గురుకులంలో ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మల్లికార్జునస్వామి ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి శ్రీశైల జగద్గురు పీఠాధిపతితో పాటు వీరశైవ సంగపీఠాధిపతులు, మఠాధిపతులు హాజరుకానున్నారని చెప్పారు.

ఆటో బోల్తా .. ఇద్దరికి గాయాలు


ప్రమాదానికి గురైన ఆటో

మిడుతూరు: మండలంలోని సుంకేసుల బాట సమీపంలో ఆదివారం ఓ ఆటో బోల్తా పడటంతో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపా రు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కృష్ణ, కృష్ణవేణి ఆటోలో కలర్ ముగ్గు అమ్ముకోవడానికి సుంకేసుల గ్రామానికి వెళ్లి నందికొట్కూరు వైపు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రహదారి పక్కన గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది.దీంతో కృష్ణ, కృష్ణవేణికి గాయాలవగా చికిత్స నిమిత్తం నందికొట్కూరు హాస్పిటల్‌కు తరలించారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు


భక్తులకు సందేశమిస్తున్న రామకృష్ణ ప్రభు

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ వ్యవస్థాపకాచార్య శీల ప్రభు పాద ప్రేమ విందు కార్యక్రమం ఆదివారం భగీరథ కాంప్లెక్స్‌లోని జగన్నాథ మందిరంలో జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరే నామ సంకీర్తన జపం యజ్ఞం జరిగింది. ఇస్కాన్ బాధ్యులు రామకృష్ణ ప్రభు సందేశం ఇచ్చారు. భగవద్గీత పంఠనం, శ్రవణం చేయాలన్నారు. ఇస్కాన్ భక్తులు పాల్గొన్నారు.

భక్తితోనే భగవంతుడి అనుగ్రహం


ప్రవచనాలు వినిపిస్తున్న హయగ్రీవాచారి

నంద్యాల(వ్యవసాయం): భక్తులు భక్తితో మాత్రమే భగవంతుడి అనుగ్రహం సాధ్యమవుతుందని టీటీడీ బ్రహ్మోత్సవాల నిత్య కల్యాణ వ్యాఖ్యాత డాక్టర్ దీవీ హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. ఆదివారం సంజీవనగర్ రామాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్, భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో 16వ రోజు భక్తులకు తిరుప్పావై 16వ పాశురం భక్తులకు వివరించారు. గోదాదేవి గోపికలను నిద్ర నుంచి లేపి వారిని నందగోకుళం లోని భవనంలోకి శ్రీకృష్ణుడి నామస్మరణ జపిస్తూ నందనవనాన్ని దర్శించుకున్న తీరును వివరించారు.





హాజరైన లబ్ధిదారులు, వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, భ్రమరాంబ చెంచుగూడెంలో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసిన గ్రామ వలంటీర్, 80బన్నూరు గ్రామంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ సువర్ణమ్మ

అవ్వాతాతల ఆనందమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం


కర్నూలులో చికిత్స పొందుతున్న శాతనకోట వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్


ఆత్మకూరులో కురుకుందకు చెందిన జయమ్మకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


హాజరైన లబ్ధిదారులు

ఆత్మకూరు: అవ్వా తాతల ఆనందమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఆదివారం పింఛన్ కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల నుంచి రూ.2,750 పెంచి పింఛన్ అందజేస్తున్నారని చెప్పారు. ఈనెలకు పట్టణంలో 167, మండంలో 165 మొత్తం 332 కొత్త పింఛన్లు మంజూరు కావడం హర్షనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజాద్‌అలీ, నాయకులు విజయచౌదరి, కోట్లనాగేశ్వరెడ్డి, రాజ్యలక్ష్మీ, నారాయణరెడ్డి, కొండలరావు, ఎంపీడీఓ మోహన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: ప్రభుత్వం అవ్వాతాతలకు ఇచ్చే పింఛన్ పెరగడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సంవత్సరం రోజు రూ.2,500 ఉన్న పింఛన్ రూ.2750 ప్రభుత్వం మంజూరు చేసింది. వలంటీర్లు ఆదివారం తెల్లవారకముందే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు.

వెలుగోడు: మండలంలో తెల్లవారుజామున నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. పెంచిన పెన్షన్ మొత్తం 2,750 రూపాయలు వాలంటీర్లు అందజేస్తున్నారు. కాగా మండలంలో కొత్తగా 174 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఈ నెల నుంచి మండల వ్యాప్తంగా 6,562 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. బోయరేవుల గ్రామంలో మాజీ సర్పంచ్ ముంతల విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు.

నందికొట్కూరు: పట్టణంలోని కేవీఆర్ గార్డెన్‌లో మున్సిపల్ దాసి సుధాకర్‌రెడ్డి ఆదివారం వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అవ్వా, తాతలకు పెంచిన పింఛన్ కానుకను అందజేశారు.ఆయన మాట్లాడుతూ గత నెల వరకు రూ. 2,500 ఇచ్చిన పింఛన్ ఈ నెల నుంచి రూ.2,750కు పెంచి ఇస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం సీఎం జగనన్న కృషి చేస్తున్నారని, మీ ఆశీర్వాదాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నబి రసూల్, కౌన్సిలర్లు చాంద్‌బాషా, జయమ్మ, రేష్మా, లాలు, నాయకులు శాలు, శేఖర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న శాతనకోట గ్రామానికి చెందిన వృద్ధుడు సయ్యద్ ఫక్రుద్దీన్‌కు వలంటీర్ ఎస్. షబానా హాస్పటల్‌కు వెళ్లి పింఛన్ సొమ్ము రూ. 2750 అందజేశారు.

కొత్తపల్లి: మండలంలో నూతన సంవత్సరం మొదటిరోజు ఆదివారం పింఛన్ పంపిణీ పండుగలా సాగింది. తెల్లవారుజామునే గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెరిగిన పింఛన్ మొత్తం రూ.2,750 అందజేశారు. మండలంలో 4290 మంది లబ్ధిదారులు ఉండగా 3,276 మందికి పంపిణీ చేశారు. మొత్తం మీద 76.36 శాతం పింఛన్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

జూపాడుబంగ్లా: ప్రభుత్వం పెంచిన పింఛన్ మొత్తం రూ.2,750ను ఆదివారం తెల్లవారకముందే లబ్ధిదారులకు వలంటీర్లు అందజేశారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ఈనెల 5,097 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. సాయంత్రం 6గంటల ప్రాంతంలో వలంటీర్లు 4,315 మందికి నగదు పంపిణీ చేయటంతో 84.16 శాతంతో జిల్లాలో జూపాడుబంగ్లా ద్వితీయస్థానంలో నిలిచింది. మిగిలిన 782 పింఛన్లను సోమవారం సాయంత్రంలోగా పంపిణీ చేసి వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేయనున్నట్లు ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. కొత్తగా 140 మందికి పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు.

పగిడ్యాల: పింఛన్ల పంపిణీ 85.17 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. మండలంలో 4,908 మంది లబ్ధిదారులుండగా 4,180 మందికి అందజేశారు. కాగా..గత నెలలో 4,801 మంది లబ్ధిదారులు ఉండగా కొత్తగా 107 మంది పెరిగినట్లు చెప్పారు. వెరిఫికేషన్‌కు 32 పింఛన్‌లు రాగా అందులో 10 క్లియర్ కాగా 22 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

భర్త మృతి చెందిన రెండు నెలలకే పింఛన్ ఇచ్చారు

నా పేరు జయమ్మ, మాది కురుకుంద. ఇద్దరు సంతానం, రెండు నెలల క్రితం నా భర్త అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబపెద్ద లేకపోవడంతో కోలుకోలేని దెబ్బతగిలింది. ఇలాంటి పరిస్థితిలో గ్రామానికి చెందిన ఎంపీటీసీ కోట్ల రాజ్యలక్ష్మీ నా కుటుంబపరిస్థితికి స్పందించి పింఛన్ మంజూరు చేయించారు. కేవలం రెండు నెలలకే పింఛన్ వస్తుందని ఊహించలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా లాంటి అభాగ్యులకు నెల రూ.2,750 అందజేస్తుండటం సంతోషం.

– జయమ్మ,కురుకుంద,ఆత్మకూరు మండలం

ఘనంగా ‘నూతన’ వేడుకలు



ఎమ్మెల్యే శిల్పాకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, ఎమ్మెల్యే ఆర్థర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్లు, అధికారులు

ఆత్మకూరు: నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి నుంచి బాణా సంచా కాల్చి, కేక్‌లు కట్ చేసి ఒకరినొక్కరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం ఆయా ఆలయాలకు వెళ్లి ఏడాదంతా తమకు మంచి జరగాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయకులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, బండిఅత్మకూరు, మహానంది మండలాల కార్యకర్తలు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, హజ్ కమిటీ మాజీ రాష్ట్ర చైర్మన్ అహమ్మద్ హుసేన్ ఇంటి వద్ద, సీపీయం ,సీపీఐ కార్యాలయం వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, ఆయా పార్టీల కార్యకర్తలు నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, రషీద్, తిరుపాలమ్మ, నాగన్న, పార్టీ పట్టణఅధ్యక్షుడు అంజాద్ అలీ, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, దరగమ్మ, పార్వతి, షఫివున్, రవణమ్మ,పరిమళ, నాయకులు విజయచౌదరి, పువ్వాడ భాస్కర్, కలీముల్లా, సుల్తాన్, రసూల్, ఫరుక్,కోట్ల నాగేశ్వరరెడ్డి, కొండలరావు, శేషిరెడ్డి, ఇందిరేశ్వరం సర్పంచ్ నారాయణరెడ్డి, ముర్తుజా, కలిముల్లా, రాజగోపాల్, తిమోతి, రవణమ్మ, జిల్లా అధికార ప్రతినిధి తిరుపంరెడ్డి, అంబాల ప్రభాకర్‌రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, పార్టీ బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, పార్టీ మహానంది మండల అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, శరభారెడ్డి, రజాక్ పాల్గొన్నారు.

నందికొట్కూరు: నూతన సంవత్సర వేడుకలు నియోజవర్గంలో వేడుకగా జరిగాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, హౌసింగ్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామసుబ్బయ్య శుభాకాంక్షలు తెలిపారు. నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అలాగే.. ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు వివిధ శాఖ అధికారులు, కుల సంఘాల నాయకుల రాకతో కార్యాలయం కిటకిటలాడింది. అలాగే మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డికి మున్సిపల్ కమిషనర్ కిషోర్, అధికారులు, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమామహేశ్వర స్వామి ఆలయం కమిటీ సభ్యులు కేదారేశ్వరప్ప, గంగాధరప్ప అనాథలకు అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, హుసేనయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి రఘురామయ్య, మహిళా విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, కౌన్సిలర్లు జాకిర్, ధర్మారెడ్డి, నాయకులు విక్టర్, పురుషోత్తంరెడ్డి, జీఎండీ రఫి, శ్రీనాథరెడ్డి, శివారెడ్డి, దేవసహాయం, రాములమ్మ, అంబన్న పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మేరికి, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతకు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్ ఏఈ రామచంద్రయ్య, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం , ఏపీఓ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు కిరణ్, లింగస్వామి, జాకిర్ పాల్గొన్నారు.

పగిడ్యాల: ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది కేక్ కట్ చేసి జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషాకు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు.


ముస్తాబైన వేంకటేశ్వర స్వామి ఆలయం

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ తెల్లవారుజామున 4 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే లక్షఒత్తుల దీపమహోత్సవ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

వెలుగోడు: స్థానిక లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ఈ నెల 2,3వ తేదీల్లో వైకుంఠ ఏకాదశి పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు అల్లె తిరుపాల్‌రెడ్డి, రేవంత్ కుమార్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ముందుగా గ్రామోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. 2న ఉదయం 5.18 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమవుతుందని, తిరుమంజన, గోవిందనామాల బృందగానం, ఉదయం 7.32 గంటలకు గ్రామోత్సవం ఉంటుందని చెప్పారు.

నీటి విడుదలతో తడిసిన వరి ధాన్యం


తడిసిన ధాన్యాన్నిచూపుతున్న రైతులు

బండిఆత్మకూరు: తెలుగగంగ కాల్వ తూము తెరవడంతో మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతులు ఆరబోసుకున్న వరి ధాన్యం తడిచిపోయింది. గ్రామానికి చెందిన అనేక మంది రైతులు శిల్పా నగర్‌కు సమీపంలో ధాన్యాన్ని ఆరబోశారు. కొందరు వ్యక్తులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తెలుగుగంగ ప్రధాన కాల్వకు ఉన్న తూము తెరిచారు. దీంతో పంట కాల్వల ద్వారా వచ్చిన నీటితో ధాన్యం తడిసిపోయింది. కొందరు రైతులు అతి కష్టం మీద నీటిని పక్కకు మళ్లించినా ఫలితం లేకపోయింది. గ్రామానికి చెందిన తలారి వెంకటేశ్వర్లుకు చెందిన వంద బస్తాలు, తలారి నారాయణకు చెందిన 50 బస్తాల ధాన్యం తడిసి పోయింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా తూము తెరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి


జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఈ నెల 7న ఓర్వకల్లులో నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నిరుద్యోగులకు సూచించారు. ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంయుక్తంగా ఓర్వకల్లు మండలంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంతో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కాటసాని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జాబ్ మేళాలో 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఆయా పోస్టులకు పదవ తరగతి నుంచి పీజీ వరకు అర్హతలు ఉన్నా నిరుద్యోగులు http://surl.li/efykz వైబ్‌సైట్ చూడలన్నారు. మరింత సమాచారం కోసం 63003 73877, 75690 68058 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

‘చిరుగాలి పలకరిస్తే’ పుస్తకం ఆవిష్కరణ


పుస్తకావిష్కరణ గావిస్తున్న ప్రముఖులు

నంద్యాల(వ్యవసాయం): హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సంబరాలు, కవి సమ్మేన కార్యక్రమంలో నంద్యాల కవి రచయిత కొప్పుల ప్రసాద్ రచించిన ‘చిరుగాలి పలకరిస్తే’ కవితా సంపుటిని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, కళారత్న డిక్కి కృష్ణ, ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కవిత అద్భుతమైనదని నవ్యతా, కవితాత్మ ఇమేజీనియం కలగల్పిన కవితలెన్నో పుస్తకం నిండా ఉన్నాయని కొనియాడారు. పట్టణంలోని పలువురు కవులు, సాహితీ వేత్తలు ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

మోటార్ సైకిళ్లు ఢీ..ఒకరికి తీవ్ర గాయాలు


అప్పనపల్లె వద్ద ఢీకొన్న మోటార్ సైకిళ్లు

రుద్రవరం: మండలంలోని అప్పనపల్లె వద్ద రెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. అప్పనపల్లెకు చెందిన వెంకటేశ్వర్లు ఆదివారం రుద్రవరం వైపు, పెద్దకంబలూరుకు చెందిన నిఖిల్ రుద్రవరం నుంచి స్వగ్రామానికి మోటార్ సైకిళ్లపై వెళ్తుండగా అప్పనపల్లె సమీపంలోని తెలుగుంగ ఉప ప్రధాన కాల్వ కట్టపై ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రానమస్తులు అక్కడికి చేరుకొని క్షతగాత్రుడిని 108లో స్థానిక వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

